# సాహితీ సౌరభం

కూచిభొట్ల శాంతి

పేడాడ చైతన్య
ఏచూరి దీప్తి
బండారు ధీరేష్
వెంగళసెట్టి గుణ కౌశిక్
చెముడుపాటి హరిహర్
గొరిజాల హర్షిణి
మేకా జాహ్నవి
మేకా జయంత్
మహార్కర్ కౌశిక్
నర్రావుల రిధిమ
పుచ్చా సహజ్
కారుమూడి సాహితి
మంత్రాల సాయిసంకల్ప
అయ్యలసోమయాజుల సాకేత్

యర్రమనేని సంజన
ఘంట శివాని
దాసరి శ్రేయ
కోడే శ్రీయాన్ ష
శంకవరం శ్రీజ
పిడతల వైష్ణవి
కరణం వల్లభ్
ఎమ్మల యశ్వంత్

పూర్వ ప్రభాసులు....

చమర్తి జాహ్నవి
వేదుల కామేష్
దంతుర్తి మాధవ్
మాలెంపాటి మనీష్
చమర్తి ప్రణవి

# సాహితీ సౌరభం

కూచిభొట్ల శాంతి

వల్లభ్: మాతృదేవి యొకటి,మాతృభూమి యొకండు

మాతృ భాష యొండు మాన్యము గదా

మాతృ శబ్దము విన మది పులకింపదా?

వినుత ధర్మశీల తెనుగు బాల!

తెలుగు సాహిత్యానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఆంధ్ర సాహిత్యంలో రకరకాల ప్రక్రియలు ఉన్నాయి. వాటిని గురించి ఇప్పుడు తెలుసుకుందామా?

ఆదికవి నన్నయ గారి కాలం 11వ శతాబ్దం నుండి 19 వ శతాబ్దం మొదటి వరకు వచ్చిన సాహిత్యం ప్రాచీన సాహిత్యం. తరువాత వచ్చిన సాహిత్యం ఆధునిక సాహిత్యం.

## ప్రాచీన సాహిత్యంలో ముఖ్యమయిన సాహితీ ప్రక్రియలు

హర్షిణి: పురాణం- వేదవ్యాసుడు రచించిన అష్టాదశ పురాణాల నుండి బమ్మెర పోతన శ్రీ మదాంధ్ర మహా భాగవతాన్ని రచించారు.

జయంత్: గజేంద్ర మోక్షము లో, గజరాజు మొసలితో పోరాడి చివరికి శక్తి తగ్గిపోయి శ్రీ మహావిష్ణువును ఇలా ప్రార్థించారు.

కలఁ డందురు దీనులయెడఁ,

గలఁ డందురు పరమయోగి గణములపాలం
గలఁ డందు రన్ని దిశలను,
గలఁడు గలం డనెడువాఁడు గలఁడో లేఁడో

శ్రీజ: దీనులను రక్షించేందుకు సజ్జనులను కాపాడేందుకు శ్రీహరి అంతటా ఉన్నాడు అని అంటారు. ఉన్నాడు ఉన్నాడు అనే శ్రీహరి ఉన్నాడో లేడో కదా! ఉండి ఉంటే వెంటనే వచ్చి నన్ను రక్షింపడేం?

సాహితి: లా వొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛ వచ్చెఁ దనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవె తప్ప నితఃపరం బెఱుగ మన్నింపందగున్ దీనునిన్
రావె ఈశ్వర కావవె వరద సంరక్షింపు భద్రాత్మకా!

దీప్తి: సిరికిం జెప్పడు శంఖ చక్ర యుగముం జేదోయి సంధింపడే
పరివారంబును జీరడ భ్రగపతిం బన్నింప డాకర్ణికాం
తర ధమ్మిల్లము జక్క నొత్తడు వివాద ప్రోత్థిత శ్రీ కుచో
పరి చేలాంచలమైన వీడడు గజ ప్రాణావనోత్సాహియై.

మేకాజాహ్నవి: అడిగెదనని కడువడిఁ జను
నడిగినఁదను మగుడ నుడువఁ డని నడయుడు
వెడవెడఁ జిడిముడి తడఁ బడ
నడుగిడు నడు గిడదు జడిమ నడు గిడు నెడలన్!
లక్ష్మీదేవి తన భర్త అంత హడావిడిగా ఎక్కడికి వెళ్తున్నారో అడిగి తెలుసుకుందామని అడుగు ముందుకువేసింది.ఆయన సమాధానం చెపుతారో

లేదో అన్న సందేహంతో ఆగింది. మళ్ళీ మెల్లమెల్లగా  అడుగుముందుకు వేసి సందేహంతో అడగలేక ముందుకు అడుగు వెయ్యలేక తొట్రుపాటుతో నడిచింది.

శ్రేయ: క్షీర సాగర మధనం నుండి పద్యం

ఖ్రింగెడివాడు విభుండని
ఖ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
ఖ్రింగుమనె సర్వమంగళ
మంగళసూత్రమ్ము నెంత మది నమ్మినదో

క్షీర సాగర మధనం లోనుండి హాలాహలం పుట్టింది.  ప్రజలు సుఖంగా ఉంటారని సర్వ మంగళ అయిన పార్వతీ దేవి తన భర్తకి గరళం స్వీకరించమని చెప్పింది. తన మాంగల్యము నందు ఎంత నమ్మకము ఉన్నదో కదా!

చమర్తి జాహ్నవి: వామన చరిత్రము నుండి పద్యం

ఇంతితై, వటుడింతయై, మఱియుదానింతై, నభోవీధిపై

నంతై, తోయదమండలాగ్రమున కల్లంతై, ప్రభారాశిపై

నంతై, చంద్రుని కంతయై, ధ్రువుని పైనంతై, మహర్వాటిపై

నంతై, సత్యపదోన్నతుండగుచు బ్రహ్మాండాంతసంవర్ధియై

దానము తీసుకున్న వామనుడు కొద్ది కొద్దిగా ఎదిగినాడు. ఇంతవాడు అంతవాడైనాడు. అంతవాడు మరింత వాడైనాడు. క్రమక్రమంగా పెరిగి పోతున్నాడు. వరుసగా ఆకాశం కంటే, మేఘమండలం కంటే, వెలుగుల

రాశికంటె పైకి పెరిగాడు. చంద్రుని వరకూ, ధృవ తార వరకూ, మహర్లోకం వరకూ, ఆపైన సత్యలోకం వరకూ పెరుగుతూ బ్రహ్మాండమంతా నిండిపోయాడు.

సాయిసంకల్ప: ఇతిహాసం : రామాయణ, మహా భారతములు.

ఆది కవి నన్నయ, తిక్కన, ఎఱ్ఱన మహాభారతాన్ని తెలుగులో రచించారు.

నన్నయ గారు రచించిన ఆది పర్వంలోనుండి పద్యం...

బిలము సొచ్చితిమేని నందెలుక చంపు
నింద యుండితిమేనిఁ దా నేర్చు నగ్ని
యెలుకచే జచ్చుకంటె నీ జ్వలనశిఖలఁ
గ్రాగి పుణ్యలోకంబులఁ గాంతు మేము!

బిలములో దూరితే అందులో ఉన్న ఎలుక చేతిలో చచ్చిపోతాము. ఇక్కడే ఉంటే ఈ మంటలలో మాడి చచ్చిపోతాము. ఎలుక చేతిలో చచ్చే కన్న అగ్నిలో ఆహుతి కావడమే మంచిది. దానివలన  పుణ్యలోకాలకి అయినా వెళతాము.

చమర్తి ప్రణవి: భారతంలో అరణ్యపర్వంలో నన్నయగారు రచించిన చివరిపద్యం – శారదరాత్రుల వర్ణన

శారదరాత్రులుజ్వల లసత్తర తారక హార పంక్తులన్
జారుతరంబులయ్యె వికసన్నవ కైరవ గంధ బంధురో
దార సమీర సౌరభము దాల్చి సుధాంశు వికీర్యమాణ క
ర్పూర పరాగ పాండు రుచిపూరము లంబరి పూరితంబులై

శరత్కాలపు రాత్రులలో మెరిసే నక్షత్రాలు దొంగలైనాయి. అంటే వెన్నెలలో చుక్కలు బాగా కనుపించటం లేదు. వికసించిన కలువపూల వాసనల తో చల్లగాలి , పూల పరాగంతో ఆకాశం వెలిగి పోతున్నది. చంద్రుడు కర్పూరపు పొడి వంటి వెన్నెలను విరజిమ్ముతున్నాడు.

సాకేత్: తిక్కన పద్యం-మానుగ ధర్మక్షేత్రం
బైన కురుక్షేత్రమున మహా హవమునకున్
బూని మనబలమున్ బాండవ
సేనయు నిటుసన్నీ యేమి చేసెం జెపుమా!

శివాని: కావ్యం:

1. శ్రీనాధుడు రచించిన శృంగార నైషధము
2. అల్లసాని పెద్దన రచించిన మను చరిత్రము
3. పింగళి సూరన రచించిన రాఘవ పాండవీయము
4. భట్టు మూర్తి అని కుడా పిలవబడే రామ రాజ భూషణుడు రచించిన వసు చరిత్ర
5. తెనాలి రామకృష్ణ రచించిన పాండురంగ మహాత్యము

ఇవి తెలుగు సాహిత్యంలో పంచ కావ్యములుగా ప్రసిద్ధి చెందినవి.

వైష్ణవి: తెనాలి రామకృష్ణ పాండురంగ మహాత్మ్యము లో తుంగభద్రానది వర్ణన:

గంగా సంగమ మిచ్చగించునె మదిన్ గావేరీ దేవేరిగా
నంగీకార మొనర్చునే యమునతో నానందముంబొందునే

రగత్తుంగ తరంగ హస్తముల నారత్నాకరేంద్రుండు నీ
యంగంబంటి సుఖించునేని గుణభద్రా తుంగభద్రానదీ!

మనీష్: ప్రబంధం: అనువాదం, అనుకరణ కాని స్వాతంత్ర్య రచనని ప్రబంధ కావ్యమని అంటారు.ఉదాహరణకి అల్లసాని పెద్దన రచించిన మను చరిత్రము, శ్రీ కృష్ణ దేవరాయలు రచించిన ఆముక్త మాల్యద.మను చరిత్రము నుండి ఒక పద్యం.

అనుచు గ్రమ్మఱు వేళ నీహారవారి

బెరసి తత్పాద లేపంబు గరగి పోయె

గరగి పోవుట యెఱుగడద్ధరణిసురుడు;

దైవకృతమున కిలనసాధ్యంబు గలదె?

ప్రవరుడు తనలో తను ఇంటికి తిరిగి వెళ్ళాలని అనుకుంటున్నప్పుడు మంచు నీటికి తడిసి తనపాదములకు రాసుకున్న పసరు పూత కరిగిపోయింది. పసరు పూత కరికి పోయిన విషయం ఆ బ్రాహ్మణుడు (ప్రవరుడు) తెలుసుకోలేదు. భూమియందు, దైవ నిర్ణయానికి సాధ్యపడినది వేరే ఏమీ లేదు. అనగా ఏ పని అయినా దైవము తలచినట్లే జరుగును కాని మరొక విధంగా జరగదు కదా!

శ్రీయాంశు: శతకం : శతక సాహితీ ప్రక్రియలో ఒకటే మకుటం కల పద్యాలు వందకు పైగా వ్రాస్తారు. బద్దెన రచించిన సుమతీ శతకము నుండి ఒక పద్యం...

పుత్రోత్సాహము తండ్రికి
పుత్రుడు జన్మించినపుడు పుట్టదు, జనులా

పుత్రుని కనుగొని పొగడగ
పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ!

కుమారుడు పుట్టగానే తండ్రికి సంతోషం కలగదు. ప్రజలు ఆ కుమారుడ్ని మెచ్చిన రోజుననే నిజమైన సంతోషం కలుగుతుంది.

చైతన్య: వేమన రచించిన వేమన శతకము నుండి ఒక పద్యం...

శాంతమే జనులను జయమునొందించును
శాంతముననె గురువు జాడ తెలియు
శాంత భావ మహిమ జర్చింపలేమయా
విశ్వదాభిరామ వినురవేమ!

శాంత స్వభావము వలన జనులకు జయం కలుగుతుంది.శాంతము వలనే గురువు ని గుర్తించగలము.మంచి చెడుల మధ్య తేడాలని విచక్షణ తో గ్రహింప గలుగుతాము.శాంత స్వభావము చెప్పలేనంత గొప్పది.

మాధవ్: కంచెర్ల గోపన్న రచించిన దాశరథీ శతకమునుండి ఒక పద్యం...

భండన భీముఁ డార్తజన బాంధవుఁ డుజ్జ్వల బాణ తూణా కో
దండ కళాప్రచండ భుజ తాండవ కీర్తికి రామమూర్తికిన్
రెండవ సాటి దైవ మిఁక లేఁడనుచున్ గడకట్టి భేరికా
దాండద దాండ డాండ నినదంబుల జాండము నిండ మత్తవే
దండము నెక్కి చాటెదను దాశరథీ!కరుణాపయోనిధీ!

రాముడు దయాసముద్రుడు ఆర్తులకు బంధువు. ప్రకాశించు బాణములు అమ్ములపొది కోదండము ధరించువాడు. భీమ విక్రమ పరాక్రమంతో బాణములను వేసే బాహుబలము కలవాడు.అటువంటి రాముని కీర్తికి సాటి గల

దైవము ఇంకొకరు లేరు.ఈ విషయమును మదగజము మీద ఎక్కి దుందుభి మీద దాండద దాండ డాండ మని మ్రోగిస్తూ బ్రహ్మాండం అంతా వినిపించేలాగా చాటి చెపుతాను

ధీరేష్ : ద్విపద కావ్యాలు: రెండేసి పాదాలతో ఉండే పద్యకావ్యం. గోన బుద్ధా రెడ్డి రచించిన రంగనాథ రామాయణం, తాళ్ళపాక తిమ్మక్క సుభద్రా కల్యాణం

మాధవ్: పద కవిత్వం, సంకీర్తన, వాగ్గేయ సాహిత్యం:ఈ మూడింటికీ భావం, రాగం, గాత్రం ప్రధానంగా ఉంటాయి. త్యాగరాజు, అన్నమాచార్య, క్షేత్రయ్య వాగ్గేయకారులు

త్యాగరాజు కీర్తన: నగుమోము గలవాని నామనోహరుని
జగమేలు శూరుని జానకీ వరుని
దేవాదిదేవుని దివ్యసుందరుని
శ్రీవాసుదేవుని సీతా రాఘవుని

వైష్ణవి: చక్కని తల్లికి చాంగు భళా!
తన చక్కెర మోవికి చాంగు భళా! (వాయులీనం తో)

కౌశిక్,మాధవ్,చైతన్య,గుణకౌశిక్ :అన్నమయ్య కీర్తన:బ్రహ్మమొక్కటే.... పర.... బ్రహ్మమొక్కటే

తందనానా అహి తందనానా అహి తందనానా పురే తందనానా

భళాతందనానా భళా తందనానా భళా తందనానా

వల్లభ్: అవధానం: అవధానం తెలుగు సాహిత్యంలో ఉన్న ఒక విశిష్ట ప్రక్రియ. ఇది సంస్కృతము, ఆంధ్రము, కన్నడ భాషలలో మాత్ర మే ఉన్న ప్రక్రియ. ఎంత కష్టమయిన సాహితీ సమస్యనయినా తేలికగా పరిష్కరిస్తూ సమయ స్ఫూర్తి తొ సమాధానాలు చెప్తూ, ఆశువుగా పద్యాలు చెప్పగలగాలి. ఇవన్నీ ఏక కాలంలో అవధాని చేసే సాహితీ విన్యాసాన్ని అవధానం అంటారు. అవధానం చేసే వ్యక్తి అవధాని అని అంటారు. అతని పాండిత్యాన్ని పరీక్షించే వారిని పృచ్ఛకులు అని అంటారు.

గుణ కౌశిక్: గరికపాటి నరసింహారావు గారు ఒక అవధానంలో దత్తపది అంశం లో సచిన్, గంగూలి,సెహవాగ్, ద్రవిడ్ ఈ నాలుగు పదాలు ఉపయోగించి తెలుగు భాష గొప్పదనం గురించి చెప్పిన పద్యం.....

బాస చిన్మయ ముద్రయౌ భాష తెలుగు

పల్కగన్ కూలియైననుకుల్కొలుకు

వస్తనుండేగ కూసెహవాగకనిన

ముద్దులొల్కును తనదైన ముద్రవిడదు

యశ్వంత్: ఆధునిక సాహిత్యంలో ముఖ్యమయిన సాహితీ ప్రక్రియలు

గేయం: గురజాడ అప్పారావు గారు రచించిన గేయం

దేశమును ప్రేమించుమన్నామంచి యన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టోయ్గట్టిమేల్తలపెట్టవోయి

సొంత లాభం కొంత మానుకు పొరుగు వానికి తోడుపడవోయ్

దేశమంటే మట్టి కాదోయ్దేశమంటే మనుషులోయ్

సంజన: వచన కవిత్వం: శ్రీశ్రీ గారు రచించిన మహాప్రస్థానం నుండి కవిత.

మరో ప్రపంచం,మరో ప్రపంచం,మరో ప్రపంచం పిలిచింది!

పదండి ముందుకు,పదండి త్రోసుకు!పోదాం, పోదాం పైపైకి!

కదం త్రొక్కుతూ,పదం పాడుతూ,హృదాంతరాళం గర్జిస్తూ

పదండి పోదాం వినబడలేదా మరో ప్రపంచపు జలపాతం?

హరిహర్: దారిపొడుగునా గుండె నెత్తురులుతర్పణచేస్తూ పదండి ముందుకు!

బాటలు నడచీ,పేటలు కడచీ,కోటలన్నిటిని దాటండి!

నదీ నదాలూ,అడవులు, కొండలు,ఎడారులా మన కడ్డంకి?

పదండి ముందుకుపదండి త్రోసుకు!పోదాం, పోదాం, పైపైకి!

కామేష్: ఎముకులు క్రుళ్ళిన,వయస్సు మళ్ళినసోమరులారా! చావండి!

నెత్తురు మండే,శక్తులు నిండే,సైనికులారా! రారండి!

హరోం! హరోం హర!

హర! హర! హర! హర!

హరోం హరా!" అని కదలండి!

మరో ప్రపంచం,మహా ప్రపంచంధరిత్రినిండా నిండింది!

పదండి ముందుకు,పదండి త్రోసుకు!ప్రభంజనంవలె హోరెత్తండీ!

వైష్ణవి: బాలగంగాధర్ తిలక్ గేయం:

చీకటి నవ్విన చిన్ని వెలుతురా!

వాకిట వెలసిన వేకువ తులసివా!.........

దేశభక్తులూ ధర్మపురుషులూ

చిట్టితల్లులూ సీమంతినులూ

ముద్దుబాలురూ ముత్తైదువులూ

కూడియాడుచు కోకిల గళముల

పడిన శుభాభినవ ప్రభాత

గీత ధవళిమవా!

సహజ్:భావ కవిత్వం, ఖండ కావ్యం:

దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి రచన.

నవ్విపోదురు గాక నా కేటి సిగ్గు ?

నా యిచ్ఛయే గాక నా కేటి వెరపు ?

కాలవిహంగమ పక్షముల దేలియాడి

తారకా మణులలో తారనై మెరసి

మాయ మయ్యెదను నా మధురగానమున!

నవ్విపోదురు గాక నా కేటి సిగ్గు ?

సాహితి: నవల, కథ, కథానిక, జీవిత చరిత్ర, వ్యాసము, ఆత్మ కథ, విమర్శ, గల్పిక, నాటకం, నాటిక, ఆశుకవిత్వం, చాటువులు మరి కొన్ని ప్రక్రియలు.

చాటు పద్యము: ఆంధ్రభాష యమృత మాంధ్రాక్షరంబులు
మురువు లొలుకు గుండ్ర ముత్తియములు
ఆంధ్రదేశ మాయు రారోగ్య వర్ధకం
బాంధ్ర జాతి నీతి ననుసరించు

తెలుగుభాష అమృతము.తెలుగు లిపి ముత్యాల వలె గుండ్రముగా ఉంటుంది.నీతి ప్రవర్తన కలిగిన ప్రజలతో ఆంధ్రదేశం పాడి పంటలతో ఆయురారోగ్యములతో వర్ధిల్లుతున్నది.

అనేక ప్రక్రియల ద్వారా ఆంధ్ర సాహిత్యానికి వైభవాన్ని చేకూర్చిన ఎందరో మహా కవులు వారందరికీ నమస్సుమాంజలులు.

జయహో తెలుగుతల్లి! జయహో!

జయహో సిలికానాంధ్ర! జయహో!

జయహో మనబడి! జయహో!

శుభమస్తు

కూచిభొట్ల శాంతి